# ముఖ్యమంత్రి కార్యాలయము

# తెలంగాణ ప్రభుత్వం

**పత్రికా ప్రకటన** **తేది: 28-10-2016**

తెలంగాణ రాష్ట్రంలో సర్వమత సమానత్వం, సౌభ్రాతృత్వం వర్థిల్లుతున్నదని నాందేడ్ గురుద్వారా బోర్డు అధ్యక్షుడు, మహారాష్ట్ర ఎమ్మెల్యే శ్రీ సర్దార్ తారాసింగ్ అన్నారు. క్యాంపు కార్యాలయంలో గురువారం గవర్నర్ ముఖ్యకార్యదర్శి హరిప్రీత్ సింగ్, నాందేడ్ బోర్డులో రాష్ట్ర సభ్యుడైన ఎస్. దల్జీత్ సింగ్ తో కలిసి ముఖ్యమంత్రి శ్రీ కె. చంద్రశేఖర్ రావుతో సమావేశమయ్యారు. జనవరిలో జరిగే గురుగోవింద్ సింగ్ 350 జయంతిని పురస్కరించుకుని దేశవ్యాప్తంగా జాగ్రుతియాత్ర నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. ఈ యాత్ర అక్టోబర్ 31న హైదరాబాద్ చేరుకుంటుందని, ఆ రోజు కులీకుతుబ్ షాహీ మైదానంలో జరిగే ప్రత్యేక కార్యక్రమానికి ముఖ్య అథిదిగా రావాల్సిందిగా ముఖ్యమంత్రిని ఆహ్వానించారు. దీనికి ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించారు. యాత్ర విశేషాలను అడిగి తెలుసుకున్నారు. గురుగోవింద్ జయంతి ఉత్సవాలు విజయవంతం కావాలని సిఎం ఆకాంక్షించారు.

ఈ సందర్భంగా తారాసింగ్ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రంలో అమలయ్యే మైనారిటీ సంక్షేమ కార్యక్రమాలను ప్రస్తావించారు. దేశంలో కేవలం రెండు నగరాల్లోనే సిక్కు మత వర్గానికి చెందిన మేయర్లుండగా, అందులో ఒకరు తెలంగాణ (కరీంనగర్ మేయర్ రవీందర్ సింగ్)లో ఉన్నారని తారాసింగ్ చెప్పారు. దీనికి సిక్కులందరి తరుఫున ధన్యవాదాలు తెలుపుతున్నట్లు వెల్లడించారు.

**సిపిఆర్ఓ టు సిఎం**